
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 3
డిసెంబర్ 2024



## 23, 24 డివిజన్లో టిడిపి సభ్యత్వ నమోదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం నగరంలోని 23,24 డివిజన్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించి డివిజన్లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ముఖ్యంగా కార్యకర్తలఅందరికీ తెలియజేస్తూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య వడ్డె%శీ%.విజయ్ నా గండ్ల మురళి జొన్నలగడ్డ వెంకటరత్నం సాకాని నాగరాజు డి వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





-500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి చర్యలు
-సంక్రాంతి నాడు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన
-66 కోట్లతో 36 చెరువులు నింపేలా మంచుకొండ ఎత్తిపోతల పథకం రూపకల్పన
-ఆయిల్ పామ్ పంటతో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం
-రఘునాథపాలెం మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో శివాయి గూడెం గ్రామం నందు 21 లక్షల 50 వేలతో చేపట్టిన (5) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, పువ్వాడ నగర్ గ్రామం నందు 78 లక్షలతో చేపట్టిన 11 అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మంచుకొండ గ్రామంలో ఒక కోటి 34 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంచుకొండ గ్రామం తో అనేక సంవత్సరాలుగా తనకు పరిచయం ఉందని, ఇక్కడ మంచి నీళ్లు, పాఠశాలలో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగం పంచుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. రైతాంగం, పేద ప్రజల కోసం భగవంతుడు తనకు ఇచ్చిన శక్తి మేరకు కృషి చేస్తున్నానని, ఖమ్మం జిల్లాలో ముందు సాగునీరు, తరువాత రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధికి బాధ్యత తీసుకొని, మన ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఖమ్మం జిల్లాలో రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన చెరువుల పునరుద్ధరణ, ఎత్తిపోతల పథకం, కాలువల నిర్మాణం చేశామని, చివరకు గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తే తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన ప్రజల రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు.

- మిగతా2లో

## భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ వారి ఆధ్వర్యంలో మన వంటగది - మన బాధ్యత

-మహిళలకు వంటల పోటీలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





స్థానిక సింహాద్రి నగర్ ఒకటి పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ భవనంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ద్వారా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాక నైపుణ్యాలను జరుపుకునేటప్పుడు ఎల్పిజి నిర్వహణ,వంటలో భద్రత గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పోటీలో ఉత్సాహభరితమైన పాల్గొనడం జరిగింది, 21 మంది పాల్గొనేవారు లిసురక్షితమైన ఎల్పిజి హ్యాండ్లింగ్ పద్దతులకు కట్టుబడి తమ వంట ప్రతిభను ప్రదర్శించారు. చందన్ (%ణూూ% ఖమ్మం), నగేష్ ( భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ) , సాహిల్ ధోబ్లే అసిస్టెంట్ మేనేజర్ సేల్ (వరంగల్) సహా న్యాయమూర్తుల ప్యానెల్ ఎల్పిజి భద్రత, డిష్ నాణ్యత, ప్రదర్శన మరియు శుభత వంటి ప్రమాణాలపై పాల్గొనేవారిని అంచనా వేసింది పోటీలో విజేతలు: మొదటి పోరంకి క్రాంతి, రెండవ వ స్థానం కె ఉషా రాణి,మూడవ వ స్థానం కె జ్యోతి ఈవెంట్ మధ్యాహ్నం 1:00 గంటలకు ముగిసింది, రోజువారీ వంటలో బాధ్యతాయుతమైన ఎల్పిజి వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారు మరియు ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. ఈవెంట్ను విజయవంతం చేసినందుకు మరియు భద్రత మరియు అవగాహనను ప్రోత్సహించే ప్రచారం యొక్క మిషన్కు సహకరించినందుకు నిర్వాహకులు, పాల్గొనేవారు, కార్యక్రమంల బాదావత్ బాలకృష్ణ గాజుల సందీప్ నగేష్ బోనకల్ రమేష్ ముదిగొండ జె ఎస్ ఆర్ కిషోర్ రామారావు శ్రీలక్ష్మి రామకృష్ణ గాయత్రి గ్యాస్, న్యాయమూర్తులు హాజరైన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.



# రైతు పొలాలకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ను ఒప్పించి పెండింగ్ పంపు పనులు పూర్తి చేసి ఎత్తిపోతలను ప్రారంభించామని, కాలువలు నిర్మించాల్సి అవసరం ఉందని అన్నారు. రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించేందుకు బుగ్గ కాలువ పనులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులను కాంట్రాక్టర్లు చేయలేకపోయారని మంత్రి తుమ్మల తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న చెరువులు త్వరగా నింపేందుకు సాగర్ నీళ్లను అత్యవసరంగా తీసుకొని రావాలని 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం శ్రీకారం చుట్టామని, దీని వల్ల 36 చెరువులు నింపేటట్లు రూపకల్పన చేయడం జరిగిందని, ప్రజలు సహకరిస్తే సంక్రాంతి నాటికి పనులకు శంకుస్థాపన చేస్తామని, వేసవి పూర్తయ్యే లోపు ప్రాజెక్టు పూర్తి చేసి చెరువుల నింపే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. 500 కోట్లతో రఘునాథపాలెం మండల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మండలంలోని అంగన్వాడీ భవనాలు నిర్మాణం, పాఠశాలల్లో మౌళిక వస్తువుల కల్పన, ప్రతి ఇంటికి మంచి నీరు, సాగు నీటి వసతి కల్పిస్తున్నామని అన్నారు. మండలంలో రైతులతో చర్చించి పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, ఆయిల్ పామ్ పంటకు కోతులు, అకాల వర్షాల వంటి అనేక సమస్యలు ఉండవని, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కంటే అధికంగా రైతులకు ఆదాయం వస్తుందని అన్నారు. రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ుహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని, అర్హులు ఎవరికైనా పథకాలు అమలు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని, డైట్ చార్జీలు, మెస్ చార్జీలు గణనీయంగా పెంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత అందిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎటువంటి అవకతవకలు పాల్పడవద్దని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, మంచుకొండ గ్రామంలో కోటి 30 లక్షల విలువ గల సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని నాణ్యతతో పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాలతో పోల్చితే మన దగ్గర మెరుగైన రోడ్లు ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వీధి దీపాలను గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనవసరంగా పెద్ద వీధి దీపాలు పెడితే పంచాయతీ నిధులు వృధా అవుతాయని అన్నారు. గ్రామాలకు ప్రాధాన్యతగా అవసరమైన అంశాలను గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా నిర్ణయించాలని తెలిపారు. పన్నుల నుండి అవసరం ఉన్న పనులను ముందు వరుసలో చేపట్టాలని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ లో చేయూత పించనులు, సదరం సర్టిఫికెట్ లకు సంబంధించిన దరఖాస్తు, ఫిర్యాదుల సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి పరిశీలించి వచ్చిన దరఖాస్తులను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ సెల్ లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు లోన్ల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, వీటిని పరిష్కరించి లబ్ధిదారులకు రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బోనకల్ మండలానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు మండల కేంద్రంలో ఉన్న 3 మద్యం దుకాణాలలో మద్యం అధిక రేట్లను అరికట్టాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం వేణుగోపాల్ నగర్ కు చెందిన ఎం. వెంకట నరసమ్మ తన ఇంటికి ఆన్ లైన్ పన్ను జనరేట్ కావడం లేదని, తమ ఇంటి నెంబర్ కూడా తప్పుగా నమోదు అయిందని, వీటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం రమణ తండా కు చెందిన ఎం. సునీత ఆశ వర్కర్ గా పని చేస్తున్నానని, ఆరోగ్య సమస్యల వల్ల మధ్యలో విధులకు హాజరు కాలేదని, ప్రస్తుత ఆరోగ్యం కుదుటపడిందని తనకు మరోసారి ఆశ వర్కర్ గా విధులలో చేర్చుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి

-జిల్లా కలెక్టర్ కు తాండ్ర వినోద్ రావు వినతి పత్రం అందజేత



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో ఖమ్మం జిల్లా నుండి ఎంపికై శిక్షణ తీసుకున్నటువంటి లబ్ధిదారులకు బ్యాంకర్లతో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ కు బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల అభివృద్ధికి తోడ్పాటు ను అందించడానికి, పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాసటగా నిలిచి ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకు ఈ పథకం తీసుకు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకాన్ని అటకెకించారని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న కుల వృత్తులు వారికి శిక్షణ ఇచ్చి ఆర్థిక స్థితి మెరుగుపర్చడానికి నిధులు మంజూరు చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ పథకం అమలు అయితే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ వైపు చూస్తారనే భయంతోనే ఈ పథకాన్ని అటకెకించారనీ మాట్లాడారు. బ్యాంకర్ల తో మాట్లాడి వెంటనే రుణాలు మంజూరు అయ్యేలా చేయాలని కోరారు. ఇదివరకే కొంతమందికి శిక్షణ ఇప్పించారని, ఇంతవరకు రుణాలు మంజూరు కాలేదని వెంటనే శిక్షణ పూర్తయిన వారికి రుణాలు మంజూరు చేసి వారికి చేయూత అందించాలని కోరారు. లేని పక్షంలో పేద ప్రజల తరపున పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్న రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దొంతు జ్వాలా గౌడ్, రుద్ర గాని మాధవ్, అపతి రామారావు, చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**-బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సిఐటియు ఆశ వర్కర్ల యూనియన్ ఆద్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలను తీర్చాలని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడం లో కీలక పాత్ర పోషిస్తున్నారని , చాలి చాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారిన వారి సమస్యల పట్టించుకోవడం లేదని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, %ంఓ% మోర్చ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దొంతు జ్వాలా గౌడ్, రుద్ర గాని మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి

**-బార్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన దివ్యమూర్తికి బార్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది. తన ప్రతిభను గుర్తించి ఈ సన్మానం చేస్తున్నట్లు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తనకు ఈ సన్మానం జరగడం సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 85 చోట్ల సన్మానం జరిగిందని డా.దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మై కంప్యూటర్స్ అధినేత బూర సైదారావు గౌడ్, అడ్వకేట్ తాళ్ల వెంకటనారాయణ, అడ్వకేట్ రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశ్శిత లక్ష్యం మేరకు హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-తల్లి కావడం ఒక వరం... పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మం**

**-తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అంబులెన్స్ ద్వారా పక్కా కార్యాచరణ ప్రణాళిక తో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్ లో హెచ్.ఐ.వీ. ధృవీకరణ పరీక్ష నిర్వహణకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంటాయని, పూర్తిగా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. తల్లి కావడం ఒక వరమని, పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. రాకుండా కాపాడుకోవడం మన ధర్మమని ప్రచారం చేయాలని అన్నారు. తల్లికి హెచ్ఐవి పాజిటివ్ వస్తే మందుల ద్వారా పుట్టబోయే బిడ్డకు సంక్రమించకుండా నివారించవచ్చని, ఈ అంశం విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి రోజు అంబులెన్స్ ఎక్కడ పర్యటిస్తుంది, పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయి మొదలగు నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అదనపు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. డి. రామారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, జాగృతి ఎన్.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ కె. కొండల రావు, వై.ఆర్.జి. ఎల్.డబ్ల్యూ.ఎస్. డి.ఆర్.పి. – వి. శివ, జనవాని ఎం.జి.ఓ. ప్రోగ్రాం మేనేజర్ ఏ. సుందర్ రావు, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ ప్రతినిధులు డి. సత్యకుమార్, ఎం. నాగయ్య, ఎం.డి. మహమ్మద్ ఆలీ, వీరయ్య, రామకృష్ణ, జి.జి.హెచ్. కౌన్సిలర్ రంగారావు, ల్యాబ్ టెక్నీషియన్ డి.సురేష్, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ప్రెసిడెంట్ మరణ వార్త తో దిగ్ర్భాంతి



ప్రజా జ్యోతి మధిర

ఈనెల 27/ 11/2024 బుధవారం నాడు దురదృష్ట వశాత్తు యాక్సిడెంట్ లో ఖమ్మం గ్రానైట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి హనుమంతరావు మరణించారు టిప్పర్ లారీ డ్రయివర్ ఓవర్ స్పీదుతో టువీలర్ పైన వెళ్లుతున్న అతనిపైకి నుండీ వెళ్ళటం వలన అక్కడిక్కడే మృతి చెందారు వారి కుటుంబానికి ఖమ్మం జిల్లా ఎలక్ట్రిషన్ యూనియన్ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేస్తున్నామువారు మన అందరి కోసం ఆయన యూనియన్ స్థాపించి ఎన్నో సమస్యలకు ముందుండి మన సమస్యల కోసం పోరాడిన వ్యక్తి ఎంతో మృదు స్వభావి స్నేహశీలి అలాంటి వారు ఈరోజు మన మధ్యలో లేకపోవడం మన దురదృష్టకరం అని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం ఏ కార్యక్రమము లో ఖమ్మంజిల్లా గ్రానెట్ యూనియన్ సభ్యులందరూ పాలోగొన్నారు

## మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఇసుక ర్యాంపును ప్రారంభించిన అధికారులు



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకు మధిర మండలంలోని పలు ఇసుక ర్యాంపుల నుండి డ్వాక్రా సంఘాల ద్వారా తోలుకునేందుకు కలెక్టర్ ద్వారా అనుమతులు ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలోని మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరి వంశీ సంధ్య ఆధ్వర్యంలో ఈరోజు ఇసుక తోలకాలను అధికారులు ప్రారంభించారు. అవసరమైన వినియోగదారులంట ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, ఇ ఓ ఆర్ డి శాస్త్రి, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ నాయకులు మధిర మాజీ ఏఎంసీ చైర్మన్ రంగా హనుమంతరావు, అద్దంకి రవికుమార్, చావా వేణు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల మధ్య దేవినేని గాయత్రి పుట్టినరోజు వేడుకలు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

జిలుగుమాడు వాస్తవ్యులు దేవినేని శ్రీనివాసరావు శశికళ కుమార్తె దేవినేని గాయత్రి పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు ముందుగా కేక్ కట్ చేసి అనంతరము అన్న వితరణ చేసినారు. దేవినేని గాయత్రి నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, నీవు మంచి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ నీవు చేస్తున్న ఉద్యోగంలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము. శ్రీనివాస రావు గాయత్రి మీ పాప గాయత్రి పుట్టినరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారి మధ్య కేక్ కట్ చేసి అనంతరం అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.









# మధిర బీజేపీ పార్టీ కార్యాలయం లో కిషాన్ మోర్చా రాష్ట్ర ఆధ్యక్షుడు

– కొండపల్లి శ్రీధర్ రెడ్డి మీడియా సమావేశం.

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల మీద ఛార్జ్ షిట్ వేస్తాం!ప్రభుత్వం ఒక్క హామీ సమగ్రంగా అమలుచేయకుండా పచ్చి అబద్దాలడుతున్నారు.కిషన్ రెడ్డి జాతీయ వాది.. రేవంత్ రెడ్డి అవకాశావాది.రైతులకు ఇచ్చిన మాటలు ..ఏమైపోయాయి.రైతుల పక్షాన నివాల్సిన మంత్రి తుమ్మల పచ్చి అబద్దాలు ఆడుతున్నారు.రాష్ట్ర అధ్యక్షులు ప్రశ్నించినందుకుగాను అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు.వేదికలపై మంత్రులు అబద్దాలు ఆడుతున్నారు.కాంగ్రెస్ ను నమ్మిన రైతులను దగా చేశారు.కెసిఆర్ తప్పులే కాంగ్రెస్ చేస్తుంది.కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హడావిడి తప్ప కొనుగోలు ఉండదు.బోనస్ మాటలు.. ఉట్టి బోగస్ మాటలే.కాంగ్రెస్ పాలన వైఫల్యాల మీద ఒకటి వ తారీకు నుండి 5వ తారీఖు వరకు ప్రతి నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాడ్.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏలూరు నాగేశ్వరావు, సాంబ, నాగేశ్వరావు, నూతక్కి నరసింహరావు, రమేష్, స్వర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ కృతజ్ఞతలు మన మాల సింహగర్జన కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ధన్యవాదాలు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

ఈ కార్యక్రమాన్ని తన బుజస్కంబాలపై వేసుకుని నడిపించిన మాలల ఐక్యవేదిక డిసినేనిపాలెం అధ్యక్షులు శ్రీ రవికాంత్ ఉపాధ్యక్షులు శ్రీ మల్లెల మధు మరియు ఎంతో గొప్పక నడిపించిన కమిటీ మెంబర్లు గుడిపూడి లక్ష్మణరావు,బొద్దుకోల సురేష్ తనమాల గోపి, రామాల సతీష్ ,సోమ వినోద్, సాంబత్తిన ఉత్తరయ్య గుడిపుడి అనిల్, సాంబత్తిని బాలు అందరికీ అలాగే మన గ్రామ మాల పెద్దలకు మాల సింహగర్జన్ కు వచ్చిన దేశినేనిపాలెం మాల సోదరలకు పేరు పేరునా మరియు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపిన గౌరవ సలహాదారులు మల్లెల ప్రకాష్ రావు



# టిడిపి సభ్యత్వ నమోదు లో అనూహ్య స్పందన

## డాక్టర్ రామనాధం



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

తెలుగుదేశం పార్టీ హరిజన గిరిజన బడుగు బలహీన మైనారిటీ వర్గాల వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నిత్యం పనిచేస్తుందని , ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రాలలోని బిసి వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారి సామాజిక గౌరవాన్ని పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, టిడిపి ఖమ్మం పార్లమెంట్ అడహాక్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రామనాధం మాట్లాడుతూ, చంద్రబాబు అధినాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ తమ బిడ్డల బంగారు భవిష్యత్ కు బాసటగా నిలబడుతుందని భావిస్తున్న కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియలో ప్రజలనుండి ప్రత్యేకంగా మహిళలనుండి ఊహించని స్పందన చూస్తున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గణనీయ ఫలితాలు సాధించనుందని తెలిపారు. టిడిపి నాయకులు చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, వేమూరి సునీల్, గడ్డం రమేష్ తదితరులు ఆన్ లైన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు శివాజి, భద్రం,కోటేశ్వరరావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సాయి తేజ మృతి కి మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరం, రాపర్తి నగర్‌కు చెందిన నూకారపు కోటేశ్వరరావు కుమారుడు నూకారపు సాయి తేజ యు.ఎస్. చికాగోలో హత్యకు గురైన ఘటనపై మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సాయి తేజ దుండగుల కాల్పులలో హత్యకు గురికావడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. సాయి తేజ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సాయి తేజ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షిచారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్తున్న విద్యార్థుల భద్రత, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు. భారతీయ విద్యార్థుల భద్రతకు సంబంధించి అక్కడి దౌత్య కార్యాలయాలు సముచితమైన చర్యలు తీసుకోవాలని నామ విజ్ఞప్తి చేశారు. ఉన్నత చదువులు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లే భారతీయ యువత ప్రాణాలు కోల్పోవడం గత కొన్నేళ్లుగా పునరావృతం అవుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధివిధానాలు రూపొందించాలన్నారు. ఈ ఘటనకు కారణమైన నేరస్థులుకు కఠిన శిక్షను పడేలా కేంద్ర ప్రభుత్వం అక్కడి భారతీయ కార్యాలయాల ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి ( స్వయంభు)

- వారి దేవస్థానంలో ఘనంగా కార్తీక మాస ముగింపు ఉత్సవం

-పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

కార్తీక మాసం అంటే హిందువులకి పరమ పవిత్రమైన మాసం లి . కార్తీక్ మాసం ముగింపు సందర్భంగా గౌరీ పాద్యమిని ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి ( స్వయంభు) వారి దేవస్థానంలో ఘనంగా జరిగింది.రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు . ఆలయ లిఅర్చకులు , శ్రీ స్వామివారి భక్త బృందం తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. తుమ్మలను శ్రీ స్వామివారి భక్త బృందం లిఆలయ మర్యాదలతో సత్కరించింది. మహిళలు అధిక సంఖ్యలో గౌరీ పాద్యమి కుంకుమ పూజలో పాల్గొన్నారు . కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులకు పూజా సామాగ్రిని ఉచితంగా దేవస్థానం అందజేసింది . శివుడు , లిశ్రీమహా విష్ణువులని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి , అనుగ్రహం పొందేందుకు ఈ కార్తీక మాసం కన్నా పవిత్రమైనది మరొకటి లేదని అన్నారు . అందుకే ఈ కార్తీక మాసంలో ప్రత్యేకంగా శివాలయాలు , విష్ణువు నెలవైన పుణ్యక్షేత్రాల్లో భగవంతుడిని దర్శించుకొని భక్తులు అనుగ్రహం పొందుతారని అర్చక స్వాములు ఈ సందర్భంగా తెలిపారు .కార్తీక మాసం ముగింపు , పాద్యమి సందర్భంగా ఆలయంలో జరిగిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ లాంఛనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భక్త బృందం అధ్యక్షులు మాడిశెట్టి మదన్ మోహన్ , కొత్త సీతారాములు , నున్న మాధవరావు , సాదు రమేష్ రెడ్డి , కల్వకుంట్ల గోపాల్ , గజ్జల వెంకన్న , బాణాల లక్ష్మణ , శంకర్ నాయక్ , సింగం అంజయ్య , బొమ్మ ఉదయ్ , సాదు శంకర్ , బోజోడ్ల సత్యనారాయణ , సముద్రాల శీను , నల్లపు శ్రీనివాసు , లక్కీ స్వామి , బొమ్మ శీను , శ్రీశైలం , ఎస్కే జాకీర్ , చట్టు మంగ మాడిశెట్టి పద్మావతి , గెల్ల కృష్ణవేణి , వందనపు శీను , గూడవు నాగరాజు , లింగస్వామి శంకర్ , సతీష్ , ఈ .ఓ రామకోటేశ్వరరావు , సదాశివరావు కృష్ణారావు , వంకాయల రమేష్ , మహంకాళి మల్లికార్జున్ , మరియు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా అన్ని మార్కెట్లలో కొత్త మిర్చి

-సానుకూల వాతావరణంతో నాణ్యమైన మిర్చి రాబడులు...

-మరో రెండు వారాలలో రాబడులు మరింత పెరగగలవనే విశ్లేషణలు..

.ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

గత సోమవారం నుండి శుక్రవారం వరకు శీతల గిడ్డంగుల నుండి గుంటూరు మార్కెట్ యార్డులో 3.50 లక్షల బస్తాలు, పరిసర శీతల గిడ్డంగుల నుండి 65 వేల బస్తాలు కలిసి మొత్తం 4.15 లక్షల బస్తాల సరుకు రాబడి కాగా 1.85 లక్షల బస్తాలు అమ్మకమైంది. ఇందులో డీలక్స్ రకాలకు డిమాండ్ కొనసాగుతున్నది. తద్వారా 341, డిడి, ఆర్మూరు, రోమీ, 334, సూపర్-10, స్పార్క్-షార్క్ లాంటి డీలక్స్ రకాలు రూ. 300-500 వృద్ధి నమోదు చేయగా బి ఎఫ్ రూ. 500 మరియు అన్ని రకాల తాలు కాయలు రూ. 500-1000 పతనమైంది.గుంటూరు మార్కెట్ యార్డులో కర్నూలు, ఎమ్మిగనూరు, మహబూబ్ నగర్, గద్వాల ప్రాంతాల నుండి వారంలో 30 వేల బస్తాల కొత్త మిర్చి రాబడి కాగా 28 వేల బస్తాల సరుకు అమ్మకమైంది. ఇందులో డీలక్స్ రకాలకు డిమాండ్ నెలకొన్నప్పటికీ దాదాపు 50 శాతం తాలుకాయలు మరియు నిమ్ము సరుకు రాబడి అవుతున్నది. నాణ్యతానుసారం వ్యాపారమవుతున్నది. వాతావరణం సానుకూలించినట్లయితే సోమవారం మిర్చి రాబడులు పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది దేశంలో ఇప్పటి వరకు వాతావరణం సానుకూలంగా ఉన్నందున పంటకు ప్రయోజనం చేకూరుతున్నది.ప్రస్తుతం నాణ్యమైన సరుకు రాబడి అవుతున్నది. తద్వారా మసాలా గ్రైండింగ్ యూనిట్ల కొనుగోళ్లు జోరందుకున్నాయి. మరో రెండు వారాలలో రాబడులు మరింత పెరగగలవనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకనగా ఈసారి ధరలు చౌకగా ఉన్నందున మసాలా గ్రైండింగ్ యూనిట్ల కొనుగోళ్లు ఊపందుకోగలవు.

గుంటూరు మార్కెట్లో తేజ కొత్త సరుకు రూ. 12,500-15,500, డీలక్స్ రూ. 16,000, డిడి రూ. 12,000%-14,000, %341 రూ.12,000%-15,000, %డీలక్స్ రూ. 15,500, ఆర్మూరు, బాడిగ%-%355 రూ. 10,000-12,000, సింజెంట బాడిగ-5531 రూ. 10,000-12,500, సీడ్ రకాలు మీడియం రూ. 8000-10,000, తాలు కాయలు తేజ రూ. 8000-10,000, ఇతర రకాలు రూ. 4000-7000 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది. గుంటూరు మార్కెట్లో శీతల గిడ్డంగులలో నిల్వ అయిన తేజ రూ. 12,000%-16,000, %డీలక్స్ రూ. 16,200-16,500, అత్యధిక సరుకు రూ. 14,000- 16,000, బాడిగ-355 రూ. 9000-12,000, సింజెంట బాడిగ%-%5531 రూ. 9000-12,500, డిడి రూ. 10,000-13,500, 341 రూ. 10,000 -15,000, డీలక్స్ రూ.15,500, నెంబర్-5 రూ. 10,000%-14,000,

%273, కుబేరా రూ. 9000-11,000, 334, సూపర్-10 నాణ్యమైన సరుకు రూ.13,000- 14,000, డీలక్స్ రూ. 14,500,మీడియం, మీడియం బెస్ట్ రూ. 10,000-12,500, ఆర్మూరు రూ. 10,000-12,000, డీలక్స్ రూ. 12,200-12,500, రోమీ, స్పార్క్-షార్క్ రూ. 12,000%-14,000,% డీలక్స్ రూ. 14,500, బాడిగ-2043 రూ. 9000-12,000, క్లాసిక్ రూ. 8000-11,000, డీలక్స్ రూ. 11,200%-11,500, %బుల్లెట్ మరియు బంగారం రూ. 9000-13,000,బిఎఫ్ రూ. 6000-8500, తాలు కాయలు తేజ రూ. 7000-8000, ఇతర రకాలు రూ. 3500-5500 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది.ఖమ్మంలో గత వారం 45 వేల బస్తాల శీతల గిడ్డంగుల సరుకు అమ్మకం కాగా,

తేజ నాణ్యమైన సరుకు రూ. 16,325, మీడియం రూ. 15,000%-16,000, %తాలు కాయలు రూ. 6500 ధరతో వ్యాపారమైంది.గత వారం వరంగల్లో 35 వేల బస్తాల ఎసి సరుకు అమ్మకంపై తేజ నాణ్యమైన సరుకు రూ. 15,000-15,800, మీడియం రూ. 11,000, 341 నాణ్యమైన సరుకు రూ. 12,000-12,500, మీడియం రూ. 10,000,వండర్ హాట్ రూ. 13,000%-14,000, %మీడియం రూ. 10,000, 1048 సరుకు రూ. 11,000, చపాటా డీలక్స్ రూ. 28,000, మీడియం రూ. 25,000, దీపిక నాణ్యమైన సరుకు రూ. 12,000-12,500, మీడియం రూ. 10,000, నెంబర్-5 రూ. 11,000 మరియు 40 బస్తాల కొత్త మిర్చి రాబడి కాగా, తేజ రకం రూ.



15,021 ధరతో వ్యాపారమైంది.హైదరాబాద్ మార్కెట్కు మహబూబ్ నగర్, గద్వాల ప్రాంతాల నుండి 5-6 వేల బస్తాల కొత్త మిర్చి రాబడి కాగా, సీడ్ క్వాలిటీ నిమ్ము సరుకు రూ. 8000-12,000, తేజ రూ. 12,000-15,000, ఆర్మూర్ రకం రూ. 10,000%-11,500, %డిడి రూ. 10,000-12,000, తాలు కాయలు తేజ రూ. 6000-7500, ఇతర రకాలు రూ.4000-6500 మరియు 3-4 వేల బస్తాల ఎసి సరుకు అమ్మకంపై తేజ నాణ్యమైన సరుకు రూ. 17,000,

మీడియం రూ. 14,000-15,000, ఆర్మూర్ రూ. 10,500-12,000, సింజెంట రకం రూ. 10,000-12,000, సూపర్ -10 రూ. 10,000-14,000, 341, రూ. 10,000-13,000, 273 రూ. 10,000-12,000, 2043 రకం రూ. 13,000%-14,000, %మీడియం 10,000-12,500, తాలు కాయలు సీడ్ రూ. 4000-5000 ధరతో వ్యాపారమైంది.కర్ణాటకలోని బ్యాడిగిలో సోమ, గురువారాలలో కలిసి 25 వేల బస్తాల కొత్తమిర్చి రాబడిపై 5531 నాణ్యమైన సరుకు రూ. 9,000-12,500, కెడిఎల్ డీలక్స్ రూ. 22,000-25,500, నాణ్యమైన సరుకు రూ. 18,000-21,000, మీడియం రూ.6500-8500, 2043 రూ. 10,000%-13,000, %తాలు కాయలు 5531 రూ. 6000-8000, 2043, కెడిఎల్ రూ. 3000-4000 మరియు 60 వేల బస్తాల ఎసి సరుకు రాబడిపై 27 వేల బస్తాల సరుకు అమ్మకమైంది. ఇందులో డబ్బి రూ. 18,000-22,000, మీడియం 14,000-16,000, కెడిఎల్ డీలక్స్ రూ. 18,000-20,000, నాణ్యమైన సరుకు రూ. 14,000%-16,000,% 2043 రూ. 9500-13,000, 5531 రూ. 9,500-13,000, తాలు కాయలు సీడ్ రూ. 5000-7000 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది.సింధనూర్ లో మంగళవారం 1500 బస్తాల కొత్త మిర్చి రాబడిపై తేజ రూ. 11,500-13,500, 2043 డీలక్స్ రూ. 16,000, మీడియం రూ. 12,000%-14,000, %5531 రూ. 11,000-12,000, తాలు కాయలు తేజ రూ. 3000-5000 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది.మధ్యప్రదేశ్లోని బేడియాలో గత వారం 35 వేల బస్తాల కొత్త మిర్చి రాబడిపై మహి ఫుల్ కట్ రూ. 16,500-17,500, మీడియం రూ. 15,000-16,000,

తొడిమె సరుకు రూ. 12,500-13,500, మీడియం రూ. 11,500-12,500, తొడిమె తీసిన తాలు కాయలు రూ.7500-8500, తొడిమె సరుకు తాలు కాయలు రూ.6000-6500 మరియు ధామనోద్, ఇండోర్, కుక్షి ప్రాంతాల మార్కెట్లలో కలిసి 25-30 వేల బస్తాల సరుకు రాబడి కాగా,

మహీ డీలక్స్ రూ. 15,000 %- 16,500,% మీడియం రూ. 12,000%-13,500, %లాల్కట్ రూ. 10,000%-11,500, %నాణ్యమైన తాలు కాయలు రూ. 6500-7000, మీడియం రూ.5000 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది.ఛత్తీస్గఢ్లోని జగదల్పూర్లో 100 బస్తాల కొత్త మిర్చి రాబడిపై తేజ రూ. 16,000 ధరతో ముహూర్త వ్యాపారమైంది. 3 వేల బస్తాల ఎసి సరుకు అమ్మకంపై తేజ రూ. 14,000-16,000, 4884 రూ. 10,000-12,000, తాలు కాయలు తేజ రూ. 6000 - 7000 మరియు మహారాష్ట్రలోని నందూర్ బార్లో 3-4 వేల క్వింటాళ్ళ కొత్త మిర్చి రాబడిపై

తేజ నిమ్ము సరుకు రూ. 4000, మీడియం రూ.2800-3000, లాలి రూ. 2500-3000 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది. రాజస్థాన్లోని బిల్వాడలో సూపర్-10 ఎసి సరుకు రూ. 11,000 ధరతో వ్యాపారమైంది.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థులకు జరిగిన మాదకద్రవ్యాల నిర్మూలన సదస్సులో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజో మిలాఖాన్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తను దైనందిక జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఉదయకాలమున ద్యాసంతో పాటు శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలని తద్వారా జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని. సవాళ్ళను సులువుగా ఎదుర్కోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత ఒత్తిడి కారణంగా చెడు వ్యసనాలకు బానిసలై, తమ విలువైన జీవితాన్ని నష్టపరచుకోవటమే కాకుండా తమ యందు ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీవ్రమైన నైరాశ్యానికి లోనుచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులందరు మదకద్రవ్యాల విషయంలో అప్రమత్తంగా ఉండి తోటి స్నేహితులు ఎవరైనా ఇటువంటి వ్యసనాలకు లోనైతే సామాజిక బాధ్యతగా బాధితుల వివరాలు సంబందిత శాఖా అదికారులకు సమాచారము అందిచటం ద్వారా వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును కాపాడిన వారవుతారని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ దృష్టిని విద్య, భవిష్యత్తు వైపు కేంద్రీకరించాలని, చెడు అలవాట్లకు చోటు ఇవ్వకుండా భవిష్యత్తును దృష్టిలో 'పెట్టుకొని ప్రణాళికలు సిద్ధపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , ట్రైనీ కలెక్టర్ మృణాల్ ఠాకూర్ ను కళాశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫర్ ఆఫీసర్ రాంగోపాల్రెడ్డి మరియు డి.సి.పి.ఒ. విష్ణువందన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా? బి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జీళ్ళచెరువులో ఘనంగా ప్రభుత్వ ఏడాది పండుగ

**-ముఖ్య అతిథిగా హాజరవ్వనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సంబరాల్లో పాల్గొననున్న మంత్రివర్యులు.**

**- సభాస్థలాన్ని పరిశీలించిన కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు.**

కూసుమంచి డిసెంబర్ 02 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అవుతున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఏడాది పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , సంబంధిత అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.30గంటలకు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే 37లక్షల మంది రైతులకు నాల్గు విడతలుగా రుణమాఫీ అమలు చేయడం, వరి పంటకు బోనస్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ "రైతు పండుగ" కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావోస్తున్న సంధర్భంగా "ఏడాది పండుగ"ను జరుపుకుంటున్నామని తెలిపారు.

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం రైతు రుణమాఫీ పై, వరి ధాన్యంపై రైతులతో మంత్రి ముచ్చటిస్తారని, అక్కడే ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుని రైతు సంబరాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

**సభా స్థలాన్ని పరిశీలించిన కార్యాలయ ఇంచార్జ్**

జీళ్ళచెరువు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని, అలాగే రైతు పండుగ, ప్రభుత్వ ఏడాది పండుగ నిర్వహిస్తున్న సభా స్థలాన్ని కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, యువజన విభాగం నాయకులు గోపి సింహాద్రి, సీనియర్ నాయకులు కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఐకేపీ గ్రామదీపిక నాగమణి, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ రైతులు బాలబోయిన సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల మాత్రమే వందకు ఫోన్ చేయండి

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణే ధ్యేయంగా ఏర్పాటు అయిన డయల్ -100 కు నవంబర్ - 2024 3 3,431 5 వచ్చాయని వీటిపై 67 ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశామని వీటిలో దొంగతనాలు-10, సాధారణ ఘాతలు-19, యాక్సిడెంట్లు-11, అనుమానాస్పద మరణాలు-2, ఇతర కేసులు-25 అని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐ.పీ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది వ్యక్తులు డయల్-100 పై అవగాహన లేకపోవడం వలన ఫేక్ కాల్స్ చేస్తున్నారని అలా చేయవద్దని అత్యవసర పరిస్థితులలో మాత్రమే డయల్-100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం అన్ని వేళల్లో 24ర7 పొందవచ్చునని తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు బీరువ వితరణ



కారేపల్లి,డిసెంబర్ 2,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సంత నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆభరణాలు భద్రపరుచుటకు ఇబ్బందులు కలగడం వల్ల దొంగల భయం ఎక్కువై ఆలయ సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్న సంగతి తెలుసుకున్న కారేపల్లి కి చెందిన చిరునోముల రామారావు ధర్మపత్ని హైమావతి గోద్రెజ్ బీరువా 15,000 రూపాయల విలువగలది సోమవారం ఆ లయ సిబ్బందికి వితరణ చేశారు.వారికి దేవస్థానం తరపున ప్రత్యేక పూజలు చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు ఈశ్వర్ శాస్త్రి, కార్యనిర్వాణ అధికారి నల్ల మోతుల శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, రాందాస్, భక్తులు పిల్లి వెంకటేశ్వర్లు, చింత సుజాత తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ స్కూల్ యూనియన్ శ్రేయస్సుకై కట్టుబడి ఉండగలరు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




ఖమ్మం కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కృష్ణ కార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత శ్రీ పాలకుర్తి కృష్ణ , ఖమ్మం జిల్లా కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నవాజ్ డ్రైవింగ్ స్కూల్ అధినేత జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎస్.కె ముస్తఫా , గౌరవ సలహాదారుడు కీర్తన డ్రైవింగ్ స్కూల్ అధినేత శ్రీ పిండిప్రోలు రామ్మూర్తి , స్టార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత శ్రీ జాకీరుద్దీన్ యూనియన్ కార్యదర్శి , శ్రీ సాయి డ్రైవింగ్ స్కూల్ అధినేత ఎం కృష్ణారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు , మధు కార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత శ్రీ వై మధు ప్రధాన కార్యదర్శి , గైడ్ డ్రైవింగ్ స్కూల్ అధినేత ఎన్.సి.సి శ్రీ సీతారాములు యూనియన్ సభ్యుడు , శ్రీనివాస డ్రైవింగ్ స్కూల్ అధినేత శ్రీ అరవింద్ యూనియన్ సభ్యుడు , స్వామి కార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత శ్రీ పీ.వీ స్వామి యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో డ్రైవింగ్ నిర్వాహకులు ఒకే ఫీజు ఒకే నినాదంతో శిక్షణ ఇవ్వాలని యూనియన్ రేట్ల ప్రకారం శిక్షణ నిర్ణయించడం జరిగిందని అన్నారు . చిన్నకారు డ్రైవింగ్ శిక్షణ 25 రోజులు ఫీజు 5000/- రూపాయలు , పెద్ద కార్లు ఎస్ యు వి డ్రైవింగ్ శిక్షణ 25 రోజులు ఫీజు 6000/-రూ నిర్ణయించడం జరిగిందని తెలిపారు . డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ రూల్స్ ఉల్లంఘించి ఎవరైనా అనుమతులు లేకుండా డ్రైవింగ్ స్కూల్ నిర్వహించిన , శిక్షణ ఇచ్చిన , ఫీజులలో బేధాలు సృష్టించిన పూర్తి ఆధారాలతో అట్టివారిని పట్టుకొని వారిపై డ్రైవింగ్ స్కూల్ రూల్స్ ఉల్లంఘన ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ... మొదటి తప్పుగా 10,000/- పదివేల రూపాయలు జరిమానా , మరొకసారి ఈ విధంగా కొనసాగితే 20,000/- వేల రూపాయలు జరిమానా విధించబడును . అదే విధంగా ఎవరైనా యూనియన్ కట్టుబాట్లు మరియు నిర్ణయాలను అతిక్రమించి శిక్షణ ఇచ్చిన వారి వాహనాలను ఆర్టీవో కి హ్యాండ్ ఓవర్ చేసి వాటి అనుమతులు శాశ్వత రద్దు చేయించబడును . కావున సదరు అందరూ సభ్యులు డ్రైవింగ్ స్కూల్ నిర్ణయాలను సహకరించి డ్రైవింగ్ స్కూల్ యూనియన్ శ్రేయస్సుకై కట్టుబడి ఉండగలరని కోరారు .

## చలి ప్రభావం నుండి వరి నారుమడిని సంరక్షించుకోవాలి

పాలేరు డిసెంబర్ 02 ప్రజా జ్యోతి



పాలేరు నియోజకవర్గంలోనే కూసుమంచి మండల పరిధిలోని నాయక్ గూడెం గ్రామంలో వరి నారుమళ్లను మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి సందర్శించి రైతులకు తగు సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగిలో చలి ప్రభావం వలన నారుమడులలో నారు సరిగా ఎదగకపోవడం ఆకులు పసుపు ఎరుపు రంగుకు మారడం, అక్కడక్కడ నారు చనిపోవడం వంటివి జరుగుతుంటాయనీ ,కావున రైతులు యాసంగిలో కొన్ని మెలకువలను పాటించి నారుమడిని సంరక్షించుకోవాలనీ తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళలో నారుమడిలోని నీటిని తీసేసి ఉదయం వెచ్చని నీటిని పెడుతుండాలనీ, చలి తీవ్రత అధికంగా ఉన్న రోజుల్లో నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలను అమర్చి పలుచటి ప్లాస్టిక్ షీట్ ను లేదా కల్లాలపై కప్పే పట్టాలను కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలనీ సూచించారు. యాసంగిలో జింకు లోపం కూడా ఉండే అవకాశం ఉన్నందున జింకు సల్ఫేటు లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని, నారుమడి ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వాడేటప్పుడు ఒక కిలో యూరియా కి రెండు గ్రాముల కార్బెండజిం మరియు మాన్కొజెబ్ మందులు కలిపి పిచికారి చేయాలనీ తెలిపారు. ముఖ్యంగా కాండం తొలిచే పురుగు బారిన పడకుండా ఉండడానికి ఎకరానికి సరిపడా నారుమడికి ఒక కిలో కార్బోఫ్ యూరాన్ 3జీ విడుదల తప్పనిసరిగా వినియోగించాలనీ , మరల నాట్లు వేసిన 15 నుండి 20 రోజుల సమయంలో ఎకరానికి 10 కేజీల చొప్పున కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను తప్పనిసరిగా వాడటం వల్ల కాండం తొలిచేపురుగును సమర్థవంతంగా నివారించవచ్చునీ తెలిపారు.చలి తీవ్రత అధికమైనప్పుడు అగ్గి తెగులు ఆశించే అవకాశం కూడా ఉన్నందున ముందు జాగ్రత్తగా ట్రై సైకిల్స్ లీటర్ నీటికి 0.6 గ్రాములను కలిపి పిచికారి చేయాలనీ సూచించారు. ఈ విధమైన సస్యరక్షణ చర్యలను పాటించడం వల్ల చలి తీవ్రత నుండి వరి నారుమడిని సంరక్షించుకోవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కంచర్ల ప్రవీణ్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , చిత్తారి వెంకన్న, కిన్నెర భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

– జిల్లా జడ్జి శ్రీనివాస్.

సత్తుపల్లి డిసెంబర్2 ప్రజా జ్యోతి.



ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని ఆరవ జిల్లా అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోర్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నాలుగు సెషన్స్ పరిధిలో ఉన్న సత్తుపల్లి , కల్లూరు, వేంసూర్ పరిధిలో ఉన్న అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ అయ్యే కేసులను రాజీ చేయాలని, దీనివలన వారికి సమయం తో పాటు వ్యయం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్కే మీరా కాసిం సాహెబ్, జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరేన్,లావణ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గోపాల్ రావు, ఏవో బోయినపల్లి రవి, న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెసులో చేరిక



కారేపల్లి, డిసెంబర్ 2, ప్రజా జ్యోతి :

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షితులై సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సింగరేణి మండలం లో విస్తృతంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గేటు కారేపల్లికి చెందిన భూక్య నాగార్జున, మూడు శ్రీనివాస్, పూసం ఎల్లయ్య, సపావట్ అప్పయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్,పువాళ్ల దుర్గాప్రసాదరావుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండవా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని అందుకే ప్రజా పాలన వచ్చి కాంగ్రెస్ లోకి చేరడం సంతోషకరమైన విషయం అన్నారు. గత ప్రభుత్వం పది ఏళ్లలో చేయలేని పనులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే చేసిందని అన్నారు. గేటుకారేపల్లి గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గ్రామంలో పార్టీని బలోపేతం దిశగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, సొసైటీ చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు, నాయకులు బానోత్ రామ్మూర్తి నాయక్, గేటుకారపల్లి కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బండి బాలశౌరి ఆధ్వర్యంలో సింహగర్జన సభకు వెళ్లిన మాల మహానాడు శ్రేణులు



తల్లాడ, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్):

హైదరాబాదులో నిర్వహించిన మాలల సింహగర్జన బహిరంగ సభకు తల్లాడ మండల మాల మహానాడు సంఘం అధ్యక్షులు, తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బండి బాలశౌరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో భారీగా వాహనాలను సంఘ బాధ్యులను తీసుకుని వెళ్లారు. హైదరాబాద్ కు వెళ్ళే ర్యాలీని తల్లాడలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ దళితులు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన మాల సోదరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దామవరపు నరసింహారావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు సిలవరాజు, నాయకులు కొండ జాన్ తదితరులు తరలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

# బ్రెయిన్ డెడ్ తో యమునా ఆకస్మిక మృతి

--అవయవదానం చేసి మానవత్వం చాటుకున్న కుటుంబ సభ్యులు..



**తల్లాడ, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఓ గృహిణి బ్రెయిన్ డెడ్ కు గురై మృతి చెందగా అవయవాలను నిరుపేద రోగులకు దానం చేశారు. ఇంటిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్సకు హైదరాబాద్ తరలించారు. ఈ క్రమంలో వైద్యులు బ్రెయిన్ డెడ్ గురైనట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే. తల్లాడ లోని నారాయణపురం నివాసి కొమ్మగంటి యమున (24) అనే గృహిణి నవంబరు 27న ఉదయం ఇంటి పని చేసుకుంటూ ప్రమాదవశాత్తు జారిపడింది. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. కాగా ఆసుపత్రి వైద్యులు నవంబర్ 30న తెల్లవారుజామున 12.23 గంటలకు హాజరైన వైద్యుల బృందం బ్రెయిన్ డెడ్గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జీవన్‌దాన్ అవయవదాన కార్యక్రమం కింద ఆమె అవయవాలను నిరుపేద రోగులకు దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. మరణించిన గృహిణి భర్త మొండితోక కమలాకర్ ఆమె అవయవాలను దానం చేసేందుకు సమ్మతించినట్లు జీవన్ దాన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. శస్త్రవైద్యులు ఒక కాలేయం, రెండు మూత్రపిండాలు, ఊపిరితిత్తులను (మొత్తం 4 అవయవాలు) తిరిగి పొందారు. జీవన్ దాన్ అవయవ దానం మార్గదర్శకాల ఆధారంగా వాటిని అవసరమైన రోగులకు కేటాయించారు. జీవన్‌దాన్‌లోని సీనియర్ ఆరోగ్య అధికారులు కొమ్మగంటి యమునా కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీయే 41వ అధారిటీ సమావేశం

**డిసెంబర్2 ప్రజా జ్యోతి.**

మొత్తం 23 అంశాలకు ఆమోదం తెలిపిన అధారిటీ

రాజధానిలో కీలకమైన భవనాలు,రోడ్లు,వరద నివారణ పనులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తూ పాలనాపరమైన అనుమతులు ఇచ్చిన అధారిటీ.

....నారాయణ,మంత్రి....

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం మూడు ముక్కలాట తో అమరావతిని నిర్వీర్యం చేసింది కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నాం 11,467 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచెందుకు అధారిటీ సమావేశంలో నిర్ణయం 360 కిమీల ట్రంక్ రోడ్లలో కు 2498 కోట్లతో కొన్ని రోడ్లకు పనులు ప్రారంభానికి ఆమోదం వరద నివారణ కు 1585 కోట్లతో పాల వాగు,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి ఆమోదం గెజిటెడ్,నాన్ గెజిటెడ్,క్లాస్ -4,అల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అధారిటీ ఆమోదం రైతులకు ఇచ్చిన రిటర్ణబుల్ లే అవుట్ లలో రోడ్లు,మౌళిక వసతుల కల్పనకు 3859 కోట్లకు అనుమతి ఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తాం Undar ground డ్రైనేజీ,స్ట్రీట్ లైట్స్,తాగు నీరు,ల్యాండ్ స్పింగ్...ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లో చేయాలని సీఎం. 5 ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ,హై కోర్టు భవనాలు డిజైన్లకు టెండర్లు పిలిచాం.. డిసెంబర్ నెలాఖరుకు ఐకానిక్ భవనాలు కు టెండర్లు పిలుస్తాం. గత ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది. ఆడవారిని కూడా హింసించారు రాజధాని అమరావతిలో ఉండకూడదని ప్రయత్నం చేశారు 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం రాబోయే మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తాం

# అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-వైరా నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం.
-కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.
-వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పువాళ్ళ దుర్గాప్రసాద్.

**కారేపల్లి, డిసెంబర్ 2,ప్రజా జ్యోతి:**



తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆదుకోవడంతోపాటు ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ అన్నారు. సింగరేణి మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటివరకు 100 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. వైరాలో వంద పడకల ఆస్పత్రి మంజూరి తో పాటు రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటుతున్న క్రమంలో సింగరేణి మండలంలో 9 కోట్ల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభించినట్లు తెలిపారు పోడు రైతులకు ప్రయోజనం చేపూరి విధంగా 5000 బోర్లు నియోజకవర్గ వ్యాప్తంగా వేసినట్టు తెలిపారు పోడు రైతుల సమస్యలన్నిటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రస్తుత ప్రభుత్వం నెలకు 7000 కోట్లకు పైగా వడ్డీ చెల్లిస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నేతలు వాస్తవాలను కప్పిపుచ్చి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంలో నిరుద్యోగ యువకులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు మెస్ ఛార్జీలు 45 శాతం పెంచినట్లు తెలిపారు. రైతుల ప్రయోజన ఆశించి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్ సర్వీసు. 200 యూనిట్ల లోపు గృహ లక్ష్మీ పథకం. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసినట్టు తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో 22 వేల కోట్ల రూపాయలకు పైగా రుణపాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా అందజేస్తుందని తెలుపుతూ రైతులకు రైతు బీమా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను పూర్తిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ కైలాస్ నేత ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల బానోత్ రామ్మూర్తి నాయక్ మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ దుగ్గినేని శ్రీనివాసరావు బానోత్ హిరాలాల్ నాగళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా మార్చడమే ప్రధాన ధ్యేయం....ఎంఎల్ఏ మట్టా

-ప్రతిపక్షం అభివృద్ధిని అడ్డుకుంటే సహించను.. ఎంఎల్ఏ

**సత్తుపల్లి డిసెంబర్2 ప్రజా జ్యోతి.**





గత ప్రభుత్వ హయాంలో సిసి రోడ్లకు నోచుకోని రహదారులు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే గ్రామంలోని అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే మా ప్రధాన ధ్యేయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సత్యం పేట గ్రామంలో రూ..45 లక్షల రూపాయలతో ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా, 15 లక్షలతో సిసి రోడ్లను ప్రారంభము, 20 లక్షలు రూపాయలతో సిసి రోడ్లకు శంకుస్థాపన, గతంలో 10 లక్షలు తోటి సిసి రోడ్లు పూర్తి చేశామని, ఎన్నికల హామీలో భాగంగా సత్యం పేట అభివృద్ధి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేశానని నిరూపించారు. అదేవిధంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో జలగం నగర్ రు..18 లక్షలు రూపాయల తోటి సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాదికాలంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని పూర్తి చేశామని,మహిళలకు కావలసినవి ఉచిత విద్యుత్, రుణమాఫీ,500 రూపాయలకే గ్యాస్,రైతు లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,గిట్టుబాటు ధర, 500 రూపాయలు బోనస్, వంటి బృహత్తర కార్యక్రమాలను ఏడాది తిరగక ముందే నిరూపించామని, ప్రతిపక్ష పార్టీ అయినా టిఆర్ఎస్ నాయకులు తలదించుకోవాలని, వారి హయాంలో శంకుస్థాపనకే పనులు పరిమితం అయ్యేవని,అభివృద్ధి నోచుకోకుండా గ్రామాలు ఉన్నాయని, కచ్చితంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గత ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలను బకాయిలుగా ఉంచితే దాన్ని సరి చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల,బట్టి,పొంగులేటి వారి అడుగుజాడల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా వచ్చే నెల ఐదో తారీకున తెలంగాణ విజయోత్సవాలు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో ఏర్పాటు చేస్తున్నామని, దీనికి అందరూ వచ్చి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా గంగారం పట్టు గొమ్మ అయిన దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధు మోహన్ రెడ్డి గ్రామానికి ఉపయోగపడుతున్నారని, వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పోరాడి,ప్రతిపక్షాలను తిప్పి కొట్టే విధంగా, పోటీ చేయకుండా ఉండేవిధంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగావుండి ,గెలుపు మనదే అదేవిధంగా,ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ప్రతిపక్షాలు అభివృద్ధికి అడ్డుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. దాసరి సేవలు చెప్పాలంటే చాలా ఉన్నాయని,రియల్ గా వారిని చూసి నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నరావు, చల్లగుండ్ల నరసరావు,కమల్ పాషా, కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు,కర్నాటి వెంకటేశ్వరరావు,దొడ్డ శ్రీను, భూపతిరెడ్డి, దామోదర్ రావు,అర్జున్,గోపి,సత్యం బాబురావు, బీమిరెడ్డి సుబ్బారెడ్డి, మల్లిశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


**-సత్తుపల్లి అభివృద్ధికి 20 కోట్ల మంజూరు పై బిజెపి నాయకులు హర్షం.**

**సత్తుపల్లి డిసెంబర్2 ప్రజా జ్యోతి.**



సత్తుపల్లి అభివృద్ధికి,భారీ నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి సోమవారం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. బుగ్గపాడు ఫుడ్,పార్క్ రైల్వే లైన్, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, మరుగుదొడ్లు, డబల్ బెడ్ రూమ్ లు, పల్లె ప్రకృతి వనాల కోసం, రైతు వేదికలు, వైకుంఠ దామాలు నిర్మాణానికి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేలకోట్ల రూపాయలను మంజూరు చేశారు. అంతేకాకుండా స్థానిక సత్తుపల్లి జాతీయ నాయకుల సుధాకర్ రెడ్డి అభ్యర్థి,కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి ప్రత్యేకమైన కృషితో సత్తుపల్లి నియోజక వర్గానికి నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేయడం పట్ల పొంగులేటి సుధాకర్ రెడ్డి,కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు,సుదర్శన్ మిశ్రా, మండల, పట్టణ అధ్యక్షులు ఆచంటనాగ స్వామి, పాలకొల్లు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్ కే రహీం తుల్లా, సుభాని, శ్రీనివాస్, మాదిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోస్తాంధ్ర జిల్లాల్లో పెరగనున్న వర్షాలు నేటి నుంచి పుల్ ఎఫెక్ట్




**డిసెంబర్2 ప్రజా జ్యోతి.**

పుల్ ఎఫెక్ట్ కారణంగా నేటి నుంచి భారీ వర్షాలు లేదా మోస్తరు వర్షాలు మొత్తం కోస్తాంధ్ర జిల్లాల్లో ప్రభావం చూపనుంది. ప్రత్యేకించి తిరుపతి – నెల్లూరు, వైజాగ్ – విజయనగరం – శ్రీకాకుళం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలను చూడగలము. తేమ లోపలకి వెళ్లటం వలన రాయలసీమ జిల్లాల్లో కూడ నేడు సాయంకాలం కొన్ని వర్షాలను చూడగలము.

# నూతన అక్రిడిటేషన్ లను వెంటనే జారీ చేయండి

**– ఐ అండ్ పిఆర్ కమీషనర్ కు టీయూడబ్ల్యూజే వినతి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



కాలపరిమితి ముగిసి రెండు సార్లు పొడిగించి ఇచ్చిన జర్నలిస్టుల అక్రిడిటేషన్స్ స్థానంలో నూతన అక్రిడిటేషన్స్ ను వెంటనే జారీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సచివాలయంలో కలిసి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సూచన మేరకు రాష్ట్ర కమిటీ నాయకులు కమిషనర్ ను కలిసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న జాప్యాన్ని కమిషనర్ దృష్టికి ఈ సందర్భంగా తీసుకొచ్చారు. నిజానికి ఆరు మాసాల క్రితమే గతంలో జారీచేసిన కార్డుల పరిమితి ముగిసిన నేపథ్యంలో నూతన కార్డులను జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కానీ వివిధ కారణాల రీత్యా దానిని ఇప్పటికే రెండు దఫాలుగా వాయిదా వేసి పొడిగించడం జరిగిందని వివరించారు. తద్వారా ప్రతి మూడు మాసాలకు ఒకసారి బస్సు పాస్ రెన్యువల్ చేసుకోవటం, కార్డులపై స్టిక్కర్ అంటించుకోవడం జర్నలిస్టులకు ఒక ప్రహసనంగా మారిందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మధ్యకాలంలో 239 జీవో కు సంబంధించి, నూతన మార్గదర్శకాలను రూపొందించడానికి గాను ఒక కమిటీని వేశారని, ఈ కమిటీ నివేదికను సత్వరమే ఇవ్వాలని కోరారు. సంబంధిత శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో నూతన అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, తద్వారా నూతన కార్డులను జారీచేయాలని ఐ అండ్ పిఆర్ కమీషనర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘంగా కోరడం జరిగింది. త్వరలోనే విధి విధానాల కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసి నూతన కార్డులను జారీ చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేష్ హజారీ, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, కోశాధికారి పి.యోగనంద్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ లు ఉన్నారు.

# నారాయణ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య

**– ప్రిన్సిపల్‌ను పరిగెత్తించి కొట్టిన బంధువులు**



**డిసెంబర్2 ప్రజా జ్యోతి.**

–మేడ్చల్ – అన్నోజిగూడలోని నారాయణ కాలేజీలో విద్యార్థి తనూష్ (16) ఆత్మహత్య వ్యవహారం ఉద్రిక్తంగా మారింది కుమారుడిని విగతజీవిగా చూసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కాలేజీ గేట్ తాళం విరగ్గొట్టి లోపలికి చొచ్చుకెళ్లారు మీ వేధింపుల వల్లే సూసైడ్ చేసుకున్నాడని ప్రిన్సిపల్ రామ్ రెడ్డిని పరిగెత్తించి కొట్టారు

# పంచాయతీ ఎన్నికల లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**-10, 21 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే రేవూరి.**

**పరకాల, డిసెంబర్ 02, ప్రజా జ్యోతి.**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలను" పండుగ వాతావరణం కల్పించేలా నిర్వహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని 10, 21 వార్డులలో పర్యటన చేసి పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఫ్లెక్సీల రూపంలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని, ర్యాలీలు నిర్వహించాలని కార్యకర్తలను సూచించారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్, బీజేపీ నాయకుల విమర్శలను తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు కోయడ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.